# వెంకటాపురం గ్రామంలో మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠ

**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చ్ 6** :వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో ఈరోజు మొల్లమాంబ గారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కుమ్మర రాష్ట్ర అధ్యక్షుడు నడికూడా జయంత్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అగ్రి శెట్టి వీరయ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం గ్రామ సర్పంచ్ భారతి ఎల్ల గౌడ్ సింగిల్విండో చైర్మన్ బి జగన్నాథం నాయుడు వీరి యొక్క ఆధ్వర్యంలో ఈరోజు వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున మొల్లమాంబ గారి విగ్రహ ప్రతిష్టను నిర్వహించడం జరిగింది 16 వ శతాబ్దపు ప్రసిద్ధ తొలి తెలుగు కవయిత్రి కడప జిల్లా గోపవరంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆమె శ్రీకృష్ణదేవరాయల కాలంలో నివసించారు సరళమైన రమణీయమైన శైలిలో మొల్ల రామాయణం ద్వీపద రామాయణం రచించి అచ్చ తెలుగు కవయిత్రిగా చరిత్రలో నిలిచారు సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని ఆరు ఖండాలలో సరళమైన అచ్చ తెలుగులో మొల్ల రామాయణంగా





రచించారు అలాగే తెలుగు సాహిత్యంలో తొలి కవయిత్రిగా కులాన్ని కాకుండా కవిత నైపుణ్యాన్ని ప్రామాణికంగా తీసుకొని అద్భుతమైన శైలిని అందించిన వీరవనిత అని కూడా చెప్పవచ్చు మొల్లమాంబ గారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంది మొల్ల రామాయణం తెలుగు సాహిత్య చరిత్రలో అత్యంత ప్రసిద్ధి చెందిన కావ్యం దీనిని సరళతకు నిదర్శనంగా చెప్పుకుంటారు అయితే ఈ యొక్క ప్రతిష్టకు వనపర్తి జిల్లాలో ఉన్నటువంటి నాయకులు మరియు మండలాల ఉన్నటువంటి నాయకులు కుల బంధువులు కుల పెద్దలు అందరి సమక్షంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన శాలివాహన సంఘం అధ్యక్షుడు నరేష్ ఉపాధ్యక్షుడు అర్జున్ కార్యదర్శి బాలరాజు కార్యవర్గ సభ్యులుగా ఎస్ రాఘవేంద్ర బి చంద్రబాబు బి జానకి రాముడు బి రాజు బి ఎల్ల స్వామి బి శ్రీరామ్ బి చిన్న రాయుడు తొలి సమయం రిపోర్టర్ వెంకటాపూర్ గ్రామ కుల పెద్దలు అందరి సమక్షంలో ఈ యొక్క ప్రతిష్ట జరగడం మైనది

## మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణకు ఆర్థిక సాయం అందించిన సింగిల్ విండో చైర్మన్ బి జగన్నాథం నాయుడు

**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చ్ 6** : శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణకు జరుపుతున్న సందర్భంలో గ్రామ శాలివాహన సంఘ సభ్యులు గ్రామ సింగిల్విండో చైర్మన్ బి జగన్నాథం నాయుడు శాలివాహన సంఘ సభ్యులకు 45000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ



కార్యక్రమంలో శాలివాహన సంఘ సభ్యులు ఎస్ రాఘవేంద్ర ఎస్ వెంకటేష్ పి బాలరాజు బి గోపాల్ బి శేఖర్ బి రంగస్వామి బి సురేష్ తదితరులు పాల్గొన్నారు